మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manantionalistvoice.com epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 87 | 21 శనివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం
పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పర్యవేక్షణ

సుప్రీంకోర్టు ధర్మాసనం

# సంచలన నిర్ణయం

02



# ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

సాంకేతిక విప్లవంలో ఇదో అంకం
మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ
హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20నేషనలిస్ట్ వాయిస్**


గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

02




# బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

## 10కోట్లు డిమాండ్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్

**ముంబై,ఫిబ్రవరి20నేషనలిస్ట్ వాయిస్**

02

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. 10 కోట్లు ఇవ్వాలని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు వచ్చినట్లు తెలుస్తోంది.అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి వాయిస్ నోట్ రూపంలో బెదిరింపు వచ్చిందని ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఈ కేసులో ముంబై పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. క్రైం బ్రాంచ్ నేతృత్వంలో దర్యాప్తు మొదలైంది. నెంబర్ ఎక్కడిదో కనుక్కొనేందుకు అమెరికా భద్రతా సిబ్బందితో పోలీసులు టచ్‌లో ఉన్నారు.బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించే పనిలోపడ్డారు. సాంకేతిక ఆధారాల కోసం అధికారులు వెతుకుతున్నారు. కాల్ డేటా రికార్డులు, డిజిటల్ ఆనవాళ్లను పరిశీలిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌కు భద్రతను పెంచనున్నారు. గతంలో కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ గ్యాంగ్ అనేక మంది సెలబ్రిటీలను బెదిరించిన దాఖాలు ఉన్నాయి.

# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## మత్స్యావతార అలంకారంలో నారసింహుడు

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి20నేషనలిస్ట్ వాయిస్**

మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు.

మిగతా 2లో



# పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఎపి ప్రభుత్వం

భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు
కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20నేషనలిస్ట్ వాయిస్**

అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు.

మిగతా 2లో

వారం రోజుల్లో జిల్లాస్థాయి

# అక్రిడేషన్ కమిటీలు

## డిపిఆర్‌వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్




**హైదరాబాద్,ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది.

మిగతా 2లో

# ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ


ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు
పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి
దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి
కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో మంత్రి తుమ్మల




**కామారెడ్డి,ఫిబ్రవరి 20నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

మిగతా 2లో




# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

## కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20నేషనలిస్ట్ వాయిస్**

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు.

మిగతా 2లో




# డిజిటల్ గవర్నెన్స్ లో రోల్ మోడల్ గా తెలంగాణ

- తెలంగాణ రైజింగ్’లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా టెక్నాలజీ
- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ స్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026’ చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

02

# వారానికో వార్డు చొప్పున వనపర్తి పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

## ప్రణాళిక బద్ధంగా పనిచేసి పట్టణ ప్రజల మన్ననలు పొందుతాం!!

## వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతి నిధి**

ప్రణాళిక బద్ధంగా పనిచేసే వనపర్తి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, వారానికి వార్డు సందర్శించి సమస్యల పరిష్కారానికి పాటుపడతామని వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ చేపట్టారు వనపర్తి ఇందిరాపార్క్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కళాశాల రాజీవ్ గాంధీ చౌరస్తా అంబేద్కర్ మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గా మాధవి రమేష్ వైస్ చైర్మన్ గా మధుసూదన్ గౌడ్ తో పాటు మరో 20 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యేసమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ మాధవి తన మొట్టమొదటి సంతకాన్ని మున్సిపల్ ఉద్యోగులకు అందించే అలవెన్స్ ఫైల్ పై, తాగునీటి సమస్యల పరిష్కారం ఫైల్ పై సంతకం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్లలో నాలుగు రోడ్లు రెండు చెరువు చెరువు కట్టలపై రెవిట్మెంట్లు కట్టి మామూలు దొబ్బిన నాయకులు అదే అభివృద్ధి అనుకున్నారు అభివృద్ధి అంటే గల్లీ నుంచి మొదలై మెయిన్ రోడ్డుకు చేరుకోవాలని వనపర్తి పట్టణంలోని ప్రతి గల్లీని సందర్శించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు ఇప్పటికే 54 కోట్ల రూపాయలతో ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని 50 కోట్లు వనపర్తి పట్టణానికి 20 కోట్లు పెబ్బేరు పట్టణానికి మంజూరు చేయించి పట్టణాన్ని అన్ని రంగాల్లో సుందరీకరణ తీర్చిదిద్దుతామని



ఆయన అన్నారు వనపర్తి పట్టణానికి 2000 ఇందిరమ్మ ఇండ్లు, పెబ్బేరు పట్టడానికి 500 ఇందిరమ్మ ఇండ్లు అధినంగా మంజూరు చేయించి ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు గత పాలకుల లాగా పంచ కట్టుకుని సోకులకు పోయే రకం కాదని పని చేస్తూ ప్రజల మనలను పొందుతూ ముందుకెళతామన్నారు గత రెండేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో సర్పంచుల బాధ్యతలు, ఎంపిటిసి బాధ్యతలు, కౌన్సిలర్ల బాధ్యతలు కూడా ఎమ్మెల్యేగా నేనే చూసుకున్నానని నేటి నుంచి ఎవరి బాధ్యతలు వారు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పులకు తావు లేకుండా మున్సిపల్ అభివృద్ధి కోసం పెద్ద జీతగాళ్లలా పనిచేస్తామని ఎమ్మెల్యే చెప్పారు ప్రతి వార్డు అభివృద్ధి చెందాలని అభివృద్ధి పనులకు నిధులు లేవనే మాట రాకుండా అవసరమైతే తననిధుల నుంచి కూడా ఖర్చు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు నేటి నుంచి అందరిపై గురుదరమైన బాధ్యతలు ఉన్నాయని వాటిని విస్మరించకుండా నిర్లక్ష్యం చేయకుండా అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఉపయోగించి పట్టణ ప్రజల మన్ననలు పొందుతామని ఎమ్మెల్యే చెప్పారు కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వ సుజాత వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

మొదటి పేజీ తరువాయి

## వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు డిపిఆర్వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రిలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

## ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

**వాషింగ్టన్,ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసిఫైడ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20నేషనలిస్ట్ వాయిస్**

ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ ప్రక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ ప్రక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ ప్రక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు.

మొదటి పేజీ తరువాయి

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

# డిజిటల్ గవర్నెన్స్ లో రోల్ మోడల్ గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20నేషనలిస్ట్ వాయిస్**

ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా అవకాశాల గని.. అపారమైన టాలెంట్ పూల్ మా బలం అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

మొదటి పేజీ తరువాయి

**కామారెడ్డి,ఫిబ్రవరి 20నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖతో పాటు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు.దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఎపి ప్రభుత్వం

ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఐ టి సి బంధన్ సంస్థ లబ్ధిదారులకు చేయూత

- వివిధ వ్యాపారాలలో అభివృద్ధి కోసం ఒంటరి మహిళా ఆధారిత కుటుంబాలకు సరుకులు పంపిణీ
- ముఖ్య అతిథులుగా మొండికుంట సర్పంచ్ ,కార్యదర్శి

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 20,పినపాక ప్రతినిధి.**

–అశ్వాపురం మండలం మొండికుంట గ్రామము లో ఐ టి సి బంధన్ సంస్థ ఆఫీస్ లో శుక్రవారం ఐటీసీ బంధన్ సంస్థ వారు మహిళా ఆధారిత కుటుంబాలకు సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథిగా మొండి కుంట సర్పంచ్ మద్రి సంధ్య రెడ్డి, ఐ టి సి బంధన్ సంస్థ నుండి లబ్ధి పొందిన నిరుపేద ఒంటరి మహిళలు ఏ విధంగా వ్యాపారంలో అభివృద్ధి చెందాలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీసీ బంధన్ సంస్థకు ముందుగా కృతజ్ఞత తెలియజేశారు మాకు వెన్నంటే ఉంటూ మాకు జీవన ఉపాధి కొరకు వారి సంస్థ నుండి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మా కుటుంబానికి చేదుడు వాదుడుగా ఉంటూ వ్యాపారం చేసుకోవడానికి కి వారి సొంత డబ్బులతో మాకు వ్యాపారం ఎలా చేయాలి అని నేర్పించి ఎవరికి ఏ వ్యాపారం కావాలో అడిగి తెలుసుకుని మాకు నచ్చిన వ్యాపారాన్ని వారి సంస్థ నుండి మాకు ఇప్పించడం జరిగింది అదేవిధంగా ప్రతి వారం మా ఇంటి వద్దకు వచ్చి వ్యాపారం మేలుకోవలు మాకు తెలియజేశారు మాకు వచ్చిన లాభాన్ని దాచుకోవడానికి మా యొక్క గ్రామాలలో ఉన్న పోస్టల్ డిపార్ట్మెంట్లో ఎకౌంటు ఓపెన్ చేపించి మా పేరు మీద డబ్బులు వేసే విధంగా పోస్టల్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి మాకు ఎకౌంటు బుక్కులు ఇప్పించారు మాకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు మేము మా పిల్లలను చదివించుకోవడం కొరకు మా యొక్క వ్యాపారం ఎంతో తోడుగా ఉన్నది అదేవిధంగా మా తల్లిదండ్రులు అన్నదమ్ములు ప్రాణ స్నేహితుల కంటే మిన్నగా ఐటిసి బంధన సంస్థ వారికి జీవితాంతం మేము రుణపడి ఉంటామని ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సర్పంచ్, మాజీ సర్పంచ్, కార్యదర్శి పాల్గొన్నారు ఐటిసి బంధన్ సంస్థ వారు మహిళా ఆధారిత కుటుంబాలకు సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఫ్యాన్సీ, కిరాణా హోటల్ బట్టల వ్యాపారం , కూరగాయలు బండ్లు, పండ్ల వ్యాపారం, కుట్టు మిషన్ వంటి సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా లబ్ధిదారులు మాట్లాడుతూ ఐటిసి బంధన్ సంస్థ వారు ఇంతటి మంచి కార్యక్రమాన్ని 2015 నుండి అశ్వాపురం మండలంలోని చుట్టూ ప్రక్కన గ్రామాలలో సుమారు 200 మంది నిరుపేద ఒంటరి, వితంతు మహిళలకు ధైర్యం కల్పిస్తూ వారి జీవన ఉపాధికి ఆర్థికంగా సహాయం చేస్తున్న ఆ యొక్క సంస్థవారు ప్రతి వారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారు చేస్తున్న వృత్తి, కుట్టు మిషన్లు కిరాణా షాపు, కూరగాయలు, ఫ్యాన్సీ ,వివిధ రకాల షాపులను వారే స్వతహాగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఒక్కొక్క లబ్ధిదారులకు 12,500 చొప్పున రుణ సౌకర్యం కల్పించారు ఈ సంస్థ అంచలంచెలుగా మరి ఎంతో ముందుకు నడవాలని నిరుపేద ఒంటరి వితంతు మహిళలకు మరెన్నో కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని ఆ సంస్థను కోరినారు అదే విధంగా బంధన్ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారెడ్డి, మాజీ సర్పంచ్ మద్రి మల్లారెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ , ఐటిసి ఆఫీసర్ గీత ప్రవళిక బంధం ఏసి ఉత్తమ్ మర్జిట్, మేనేజర్




వెంకటేశ్వర్లు నాగేంద్రబాబు, బంధన్ సంస్థ నిర్వాహకులు , తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదులు వృత్తిపరంగా ఏఐ టెక్నాలజీని వాడుకొని నిష్ణాతులు కావాలి

**లైబ్రరీ మరియు కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా జడ్జి కర్ణ కుమార్**

**జిల్లా జడ్జి కర్ణ కుమార్ ను ఘనంగా స్వాగతించి సన్మానించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు**

**కార్యక్రమంలో పాల్గొన్న 16వ అదనపు జిల్లా జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి**

**కార్యక్రమాన్ని అద్భుతంగా కొనసాగించిన ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి**

**లైబ్రరీ మరియు కమిటీ హాల్ నిర్మాణ దాత బీరంగూడ జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన న్యాయవాద కమిటీ సభ్యులు**

**న్యాయవాద బార్ అసోసియేషన్ కు కుర్చీలు మరియు టేబుల్ లు ప్రధానం చేసిన తాండ్ర శ్రవణ్ రెడ్డిని ఘనంగా సన్మానించిన జిల్లా జడ్జి**

**కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది**

**షాద్ నగర్: నేషనలిస్ట్ వాయిస్**

న్యాయవాద వృత్తిలో న్యాయవాదులు నిష్ణాతులు కావడానికి లైబ్రరీ ఎంతగానో ఉపయోగపడుతుందని, న్యాయవాద వృత్తికి లైబ్రరీ ఒక వరం లాంటిదని, ప్రతి న్యాయవాది ఉన్నతంగా ఎదగడానికి లైబ్రరీ ఎంతో సహకరిస్తుందని, ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులు టెక్నాలజీని కూడా ఉపయోగించుకోవాలని, ఏఐ టెక్నాలజీ ద్వారా ఎన్నో విషయాలు తెలుస్తాయని జిల్లా న్యాయమూర్తి కర్ణ కుమార్ అన్నారు. లైబ్రరీ మరియు కమిటీ హాల్ ప్రారంభోత్సవం షాద్ నగర్ పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ లో ఈరోజు లైబ్రరీ మరియు కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి కర్ణ కుమార్ ను 16వ అదనపు జిల్లా జడ్జి స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్ యాదవ్, కమిటీ సభ్యులు మరియు పట్టణ న్యాయవాదులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ లైబ్రరీ మరియు కమిటీ హాల్ ప్రారంభోత్సవం చేసి అక్కడే ఏర్పాటు చేసిన శిలాఫలకానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో న్యాయవాద కమిటీ సభ్యులు జిల్లా జడ్జి కర్ణ కుమారును, 16వ జిల్లా అదనపు జడ్జి స్వాతి రెడ్డిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితిని పూల బొకేలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**లిఈ సందర్భంగా జిల్లా జడ్జి కర్ణ కుమార్ మాట్లాడుతూ....**




బార్ అసోసియేషన్ లో లైబ్రరీ మరియు కమిటీ హాల్ నిర్మాణానికి విరాళం అందించిన దాతలు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ దాత తాండ్ర శ్రవణ్ రెడ్డిని జిల్లా జడ్జి కర్ణ కుమార్ అభినందిస్తూ శ్రవణ్ రెడ్డిని సన్మానించారు. కొన్ని అనివార్య కారణాలవల్ల బీరంగూడ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కాలేక పోయారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా జడ్జి కర్ణ కుమార్ మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ లో ఉన్న పాత కేసులకు సంబంధించి న్యాయమూర్తులు న్యాయవాదులు పరస్పరం సహకరించు కుని కేసుల సత్వర పరిష్కారానికి మార్గం చూడాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసినందుకు సంతోషంగా ఉందని, కోర్టు కాంప్లెక్స్ లో రెండవ అంతస్తు నిర్మాణానికి సంబంధించి హైకోర్టు పర్మిషన్ కూడా ఇచ్చిందని, అందరూ న్యాయవాదులు పరస్పరం సహకరించు కొని ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందాన్నిస్తుందని అన్నారు. న్యాయవాదులందరూ టెక్నాలజీని ఉపయోగించుకుని నిష్ణాతులు కావాలని కోర్టు కాంప్లెక్స్ కు సంబంధించి సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ పోతామని హామీ ఇచ్చారు. కోర్టు లోని సమస్యలను పరిష్కరించడానికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా జడ్జి కర్ణ కుమార్ కు, దాతలు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, తాండ్ర శ్రవణ్ రెడ్డి లకు న్యాయవాద బార అసోసియేషన్ కమిటీ సభ్యులతో పాటు న్యాయవాదులందరూ అభినందిస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్ట్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, అన్ని కోర్టుల సిబ్బంది, కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ఫలితాలు

# పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

## స్వామివారి దేవస్థానమునకు 50, వేలు విలువచేసే వస్తువుల వితరణ

**గంపలగూడెం,నేషనలిస్ట్ వాయిస్**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం వాస్తవ్యులు గారపాటి నాగేశ్వరరావు 50 వేలు రూపాయలు విలువచేసే డోలు, సన్నాయి లు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య శుక్రవారం తెలిపారు.



## ఇంద్రేశంలో అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన.. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమన్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు బండి శంకర్, శివారెడ్డిలను ఘనంగా సన్మానించారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## వెన్నెముక శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

### అత్యాధునిక పద్ధతులతో వైకల్య సవరణ

### స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 20**

వెన్నెముక సమస్యలు, వైకల్యాల సవరణలో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని ప్రముఖ స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ తెలిపారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన ఆయన, సింగపూర్‌లోని ఎన్ యూహెచ్ఎస్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్కోలియోసిస్ (వెన్నెముక వంకర) వంటి సంక్లిష్ట సమస్యలకు భారతదేశంలో అతికొద్ది మంది మాత్రమే చేసే వెర్టెబ్రల్ బాడీ టెదరింగ్ (వీబీటీ), యాంటీరియర్ స్కోలియోసిస్ కరెక్షన్ ( ఏఎస్ సీ) వంటి శస్త్రచికిత్సలను తాము విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. 3ఙ ఇమేజింగ్, ఏఐ , ఆధారిత ప్లానింగ్ ద్వారా వెన్నెముక సహజ కదలికలు దెబ్బతినకుండా 70 శాతానికి పైగా వంకరను సరిచేయవచ్చని తెలిపారు. తక్కువ కోత.. త్వరితగతిన కోలుకునే అవకాశం యూనిపోర్టల్ ఎండోస్కోపిక్ సిస్టమ్స్ ద్వారా వేలిముద్ర పరిమాణంలో ఉండే చిన్న కోతతోనే డిస్క్ సమస్యలు, నరాలు నొక్కబడటం వంటి వ్యాధులకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఈ పద్ధతిలో రక్తస్రావం 90 శాతం వరకు తగ్గుతుందని, ఇన్ఫెక్షన్ల భయం ఉండదని పేర్కొన్నారు. దీనివల్ల రోగులు శస్త్రచికిత్స జరిగిన రోజే డిశ్చార్జి అయ్యి, కొద్ది వారాల్లోనే సాధారణ పనుల్లో చేరవచ్చని వివరించారు. గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం వెన్నెముక కణితులు , తీవ్ర గాయాలకు న్యూరో మానిటరింగ్ పద్ధతిలో అత్యంత భద్రంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. రోగుల జీవన నాణ్యతను పెంచడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధులు సింహరాజు శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము గంగుల కమలాకర్ కు లేదు

### - నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలి...

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్....

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని , తాను సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక , పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు శనివారం రోజున గుగ్గిల రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించ లేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం , దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని , ఇది ఆయన సిగ్గుమాలినతనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిల్లపు ఇంటిపై, వాసాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని , భయపడ్డారన్నారు. . గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో.. దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు నీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు. గుగ్గిళ్ళపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని నీలాగా భూమాఫియాను ప్రోత్సహించి, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని.. ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు మానుకొని మూసుకొని కూర్చొని ఉండాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను రాజకీయంగా బొంద పెట్టడమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వం లో, బిజెపి పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తావో చూస్తామని, మేము సవాల్ విసురుతున్నమనీ, ఈ సవాలుకు నువ్వు కట్టుబడి ఉండు నీకు దమ్ముంటే గెలిచి చూపించు, నువ్వు ఎలా గెలుస్తావో మేము



చూస్తామని సవాల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశాం, కేవలం డబ్బుకు నీ ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజావిశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు.

# పెద్ద తూప్రా గ్రామంలో రోడ్డు పక్కన ప్రభుత్వ భూమిలో వెలుస్తున్న విగ్రహాలు

### ఇదోరకం భూకబ్జా అంటూ స్థానికుల ఆరోపణ

**శంషాబాద్. ఫిబ్రవరి 20. నేషనలిస్ట్ వాయిస్.**



శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో ఇటీవల కొందరు యువకులు అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పథకం ప్రకారమే ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి కుట్ర పన్నుతున్నారని గ్రామంలో గుసగుసలు మొదలయ్యాయి. ఇదే అదనుగా భావించి మరికొందరు వ్యాపార సముదాయాలను ( డబ్బాలు) ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తున్నది. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పై తిమ్మాపూర్ చౌరస్తా నుండి అమీర్పేట్ వెళ్లే దారిలో పెద్ద తూప్రా గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి ఎవరి ప్రయత్నాలు వాళ్ళు మొదలు పెట్టినట్లు తెలుస్తున్నది. గ్రామంలో ఇటీవల వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయిందని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు జరిగిన డబ్బాలు ఏర్పాటు చేసిన భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉన్నదని పలువురు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ స్థలం కావడంతో పలువురు వ్యక్తులు జీవనోపాధి కోసం టిఫిన్ సెంటర్లు. టీ సెంటర్లు. ఇస్త్రీ దుకాణాలు. మాంసం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని కుట్రలు పండుతున్నట్లు తెలుస్తుంది.

# నాణ్యతకు తిలోదకాలు

### ఎఫ్ ఎస్ సి ఎస్ గోదాం నిర్మాణంలో పెద్ద పెద్ద బండరాళ్లతో కూడిన మట్టి వాడకం

### అధికారుల పర్యవేక్షణ లోపం

### కస్తాల మాజీ సర్పంచ్:నాతాల అంజిరెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 20**

నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ఎఫ్ ఎస్ సి ఎస్ కోపరేటివ్ బ్యాంక్ లో కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు ఇచ్చే ఎరువులు ప్రైవేట్ దుకాణదారులు మోసం చేసి ఎక్కువ రేటు తో అమ్ముతున్నారని, రైతులకు ఇబ్బందులు కలగకుండ ఉండడానికి ప్రభుత్వం గుర్తించి ఎఫ్ ఎస్ సి ఎస్ బ్యాంకు వద్ద గోదాం నిర్మాణం కొరకు సుమారు 25 నుంచి 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్లు నూతన భవనం ఏర్పాటు పునాది లోపల(బరంతి)లో నాణ్యమైన మట్టిని నింపకుండా రోడ్లపై ఉండే పాత గోడల మట్టి,పెద్దపెద్ద బండరాళ్లతో కూడిన మట్టిని తీసుకువచ్చి అందులో నింపుతున్నారని,ఇలా చేస్తే తొందరగా కుంగిపోయే అవకాశం ఉన్నదని నల్లగొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామ మాజీ సర్పంచ్, చండూరు కోపరేట్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నాతాల అంజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశాడు. కాంట్రాక్టర్లు తక్కువ ఖర్చుతో దొరికే నాసిరకం, బండరాళ్లతో కూడిన మట్టితో డబ్బులను మిగిలిచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని,డి ఈ, ఏ ఈ ల పర్యవేక్షణ లోపించిందని చెప్పడంలో ఇదొక నిదర్శనమని ఆయన తెలిపాడు.రైతులకు శాశ్వతంగా ఉపయోగపడే గోదామును కాంట్రాక్టర్లు మోసం చేయొద్దని, నిర్మాణంలో ఎలాంటి లోపాలు ఉండదని తక్షణమే అందులో ఉన్న మట్టి పెద్ద బండ రాళ్ళను తొలగించాలని, తొలగించని పక్షంలో అధికారులపై,కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని తెలియజేయడం జరిగింది.







నాతాల అంజిరెడ్డి
మాజీ సర్పంచ్
కస్తాల

# సోషల్ మీడియా రివ్యూ మీటింగ్‌కు హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### - పాల్గొన్న నియోజకవర్గ యువజన శ్రేణులు

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 20, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం,మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) నందు శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా మరియు యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో పినపాక నియోజకవర్గ శాసనసభ సభ్యులు, పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువతను చైతన్యపరచడం మరియు ప్రజా సమస్యలపై సమయానుకూలంగా స్పందించడం పై యువజన శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి యువత ముందుండాలని, సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయాలని పిలుపునిచ్చారు.





# రహిత తెలంగాణే లక్ష్యం











### ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు.. ప్రత్యేక శిక్షణకు చర్యలు
### కానిస్టేబుల్ సౌమ్య బలిదానం వృథా పోనివ్వం
### డ్రగ్స్ కట్టడికి అంకితభావంతో పని చేస్తున్న అధికారులకు అభినందనలు
### ఎక్సైజ్ అధికారుల డైరీ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను శుక్రవారం రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది యువతభవిష్యత్తు నాశనమవుతోంది.. ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయి. తలిదండ్రుల ఆశలు అడియాశలవుతున్నాయి.ఇలాంటి అరాచక శక్తులను సమాజం నుంచి ఏరిపారేయాలి. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే మన లక్ష్యం కావాలి అని స్పష్టం చేశారు.విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు.స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తాం అని జూపల్లి ప్రకటించారు. అక్రమ మద్యం నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అంకితభావంతో పని చేస్తున్న అధికారులను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి అభినందించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి అధికారులు తమ శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ఈ పోరాటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అధికారుల వెంటే ఉంటుందని, అవసరమైన వనరులు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన సహాయ సాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ (జుఅటశీతీఎవఎవత్ ) జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తిని బైక్ పై ఆసుపత్రికి తీసుకెళ్లి మానవత్వం చాటుకున్న ఎస్సై నరేష్

- అంబులెన్స్ ఆలస్యండ పరిస్థితి విషమం,ఆలస్యం చేయని పోలీస్ అధికారి
- సెకన్లలో నిర్ణయం స్వయంగా బైక్‌పై ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ప్రమాద స్థలంలో కదిలించిన దృశ్యం "శభాష్ పోలీస్" అంటూ ప్రజల ప్రశంసలు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20:**

వనపర్తి జిల్లా నర్సింగాయపల్లి డిగ్రీ కళాశాల సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం ఒక్కసారిగా ఉద్రిక్తత సృష్టించింది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఈ ఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి రోడ్డుపైనే ప్రాణాల కోసం పోరాడుతున్న పరిస్థితి నెలకొంది. అదే సమయంలో గోపాల్పేట నుండి వనపర్తికి బైకుపై వస్తున్నా జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్సై నరేష్ ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. అంబులెన్స్ తక్షణం అందుబాటులో లేకపోవడంతో ఆలస్యం ప్రాణాంతకమవుతుందని గ్రహించిన ఆయన, ఎలాంటి సందేహం లేకుండా గాయపడిన బాధితుడిని తన బైక్‌పై స్వయంగా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎస్సై నరేష్ చూపిన ఈ వేగవంతమైన మానవీయ స్పందన అక్కడ ఉన్న ప్రజలను కదిలించింది. ప్రాణాలను కాపాడేందుకు తీసుకున్న ఆ క్షణిక నిర్ణయంపై స్థానికులు "శభాష్ పోలీస్" అంటూ ప్రశంసలు కురిపించారు. ఈ ఘటన పోలీసు సేవల్లో మానవత్వం ఎంత గొప్పదో మరోసారి చాటిచెప్పింది







# సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20**

ఈ సందర్భంగా మున్సిపల్ చేర్మెన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులతో శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో 2020 నుండి 25 వరకు కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ గా పదవి నిర్వర్తించగా ఇప్పుడు మరోసారి కూడ కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ పదవిని చేపట్టగలిగాను ఈ చైర్మన్ పదవి చేపట్టడానికి నాకు సహకరించిన కౌన్సిలర్ సభ్యులకు అదేవిధంగా మొదటి నుండి నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహించిన నా మూడో వార్డు ప్రజలందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజలందరికీ పారదర్శకమైన పరిపాలన అందేలా చూస్తూ సిరిసిల్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తూ స్వచ్ఛ సిరిసిల్లగా ఒక ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా సిరిసిల్లను తీర్చిద్దడం కోసం కృషి చేస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాష, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు, అధికారులు మరియు పుర ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు..



# కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన పాత తాండ సర్పంచ్

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పాత తాండ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు
- కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

రేవెల్లి మండలం పాత తాండ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ . శ్రీను, ఉప సర్పంచ్ సూర్య, ముగ్గురు వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు కేశంపేట సర్పంచ్ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పాత తాండ సర్పంచ్ మాట్లాడుతూ పాత తాండ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సురేష్ గౌడు, శ్రీను , ఉప సర్పంచ్ సూర్య, వార్డు మెంబర్లు జగపతి నాయక్, రాజేష్, మరియు నాయకులు శంకర్ నాయక్, బద్రి నాయక్, లచ్చనాయక్, పూర్య నాయక్, బోడ్యా నాయక్, బిచ్చ నాయక్, సింహాద్రి, లక్ష్మణ్, మహేష్, రాజు, చందన్, రమ్య నాయక్, నాను, గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# పట్టపగలే అక్రమ ఇసుక రవాణా

**చిగురుమామిడి ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

చిగురు మామిడి మండలంలోని రామంచ మోయ తుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండాపట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు,ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారనీ ఆరోపణలున్నాయి. గత రెండు రోజులుగా రామంచ మోయ తుమ్మెద వాగు నుండి ఇందుర్తి మీదుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలానికి , మరియు ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. కొంతమంది ఇసుక ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక రవాణా పై అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### తహసిల్దార్ వివరణ

మండల తహసిల్దార్ రమేష్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా చిగురుమామిడి మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు గాను, మరియు ఇతర వాటి కొరకై ఇసుకకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని వారు తెలిపారు.



# సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం - ఎమ్మెల్యేమేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



నిరుపేదల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, గతంలోనూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యాయని నేడు రేవంత్ రెడ్డి సర్కార్ లోనే రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ నీరు పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వనపర్తి మండలం చందాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న పుల్లరి నీలమ్మ నాగరాజు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు తమ ఆర్థిక స్తోమత సరిగా లేక ఇరుకు ఇళ్లల్లో ఉంటూ జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం అధికారుల పాటు ప్రజలకు సేవలందించాలని వారు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, అమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇద్దరు ఉపాధ్యాయులను విధుల నుండి తప్పించిన డిఈఓ రంగయ్య

**నెక్కొండ 20 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అజ్మీరా మాంగ్య తండా ఏంపిపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అంకం ప్రవీణ్ కుమార్, గొట్లకొండ ఏంపిపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రామారాపు రవి అనే ఇద్దరు ఉపాధ్యాయులు అనుమతి లేకుండా గైర్హాజరు అయినందుకు ఇద్దరు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి విధుల నుండి తపించారు. 18 ఫిబ్రవరి 2026 బుధవారం రోజున ఏఎంఓ సుజన్ తేజ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అజ్మీరా మాంగ్యతండా, గొట్లగొండ పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంలో ఇద్దరు ఉపాధ్యాయులు అనుమతి లేకుండా గైర్హాజరు అయ్యారని నిజ నిర్ధారణ కావడంతో వీరి సమాచారమును ఉన్నత అధికారులకు అందించారు. సమాచారం అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి నిజ నిర్ధారణ కావడంతో ఇద్దరు ఉపాధ్యాయులను విధుల నుండి తప్పిస్తూ ఉత్తరాలు జారీ చేశారు. అదేవిధంగా రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్ అజ్మీరా మాంగ్యతండా, గొట్లగొండ పాఠశాలలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ఆగ్రహించిన డిఈఓ సోకజ్ నోటీసులు జారీ చేశారు.

# రాయల్ గండి శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**


పదరా మండల్ రాయల్ గండి శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికిన కుంద మల్లికార్జున్ జాతర నిర్వాహకులు అనిల్ చంద్రమౌళి ఆహ్వానించడం జరిగినది ఆహ్వానం స్వీకరించినకాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ ఐఎన్టీయూసీ తాలూకా కార్యదర్శి ఉస్మాన్ ఐఎన్టీయూసీ మండల ఉపాధ్యక్షులు మౌలానా ని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు ఆహ్వానించడం జరిగినది.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**


పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల గ్రామం రెడ్డి గారి బాలకృష్ణ గారి ఆహ్వానం మేరకు తన కూతురు తలంబ్రాలకు పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల చంద్రయ్య యాదవ్ పాల్గొనడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో, మారేడు మాన్ దీన్నే మాజీ సర్పంచ్ వి అరవింద్, క్రొత్త యాపట్ల మాజీ సర్పంచ్ దేవేందర్, కొత్తపేట సర్పంచ్ చిత్రనాథ రాకేష్ మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య మాజీ వార్డ్ నెంబర్ దాసర్ల శివ వార్డ్ నెంబర్ భయ్యా ఆంజనేయులు వెనచర్ల ఉపసర్పంచ్ భయ్యా రాముడు దస్తగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్‌గా ఛత్రు నాయక్ నియామకం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జోనల్ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్‌గా అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామానికి చెందిన గిరిజన నాయకుడు ఛత్రు నాయక్‌ను నియమించారు.ఎన్నో రోజులుగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ, యువజన కాంగ్రెస్‌లో క్రమశిక్షణతో సేవలందిస్తున్న ఛత్రు నాయక్‌కు గ్రామీణ ప్రాంతాల్లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటనను విస్తరించాలనే నమ్మకంతో జాతీయ పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ సునీల్ పవర్ నియామక పత్రం అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన పిసిసి ఉపాధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర, కిరణ్ మూగభాష, నేషనల్ ఇంచార్జ్ సుభాష్ యాకర్ గారికి అలాగే ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ఛత్రు నాయక్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.




# బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

## మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

**లండన్,ఫిబ్రవరి20నేషనలిస్ట్ వాయిస్**

ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్- విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

# గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచం హుస్నాబాద్ ఏసిపి సదానందం





**హుస్నాబాద్ ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచం లాగా పనిచేస్తాయని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులతో ఏసిపి సదానందం మరియు ఎస్సై లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి మరియు శాంతిభద్రతల పరిరక్షణపై ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రధాన కూడళ్లు, వీధుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో కొత్తగా ఏవైనా విగ్రహాలను ప్రతిష్టించాలనుకుంటే, సంబంధిత శాఖల నుండి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిబంధనలు పాటించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత మరియు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించేలా చూడాలని, హెల్మెట్ ధరించడం మరియు అతివేగాన్ని నియంత్రించడంపై అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...పోలీసులు మరియు ప్రజల మధ్య సత్సంబంధాలు ఉండాలని, గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నా లేదా ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం





**సుల్తానాబాద్ ఫిబ్రవరి-20 నేషనలిస్ట్ వాయిస్**

వార్డు సభ్యుల ఐదు రోజుల శిక్షణలో భాగంగా నాలుగవ రోజు మహిళా శిశు సంక్షేమంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ సీఈవో కె నరేందర్, మాట్లాడుతూ గర్భిణీ మహిళల బాలింతల ఆరోగ్యం కొరకు అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని, అలాగే వేధింపులు గృహింస వల్ల ఇబ్బందుల పడే మహిళలు ఆడపిల్లల సంక్షేమం కొరకు సఖి సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అనాధ పిల్లల కోసం హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని అలాగే ఆడ పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఉపసర్పంచులు వార్డు సభ్యులకు తెలియజేశారు. అలాగే గ్రామాలలో ప్రతి వార్డు స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి గ్రామపంచాయతీ ద్వారా వాటిని పరిష్కరించుకునేందుకు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావు మండల పంచాయతీ అధికారి మౌనిక అదనపు సిడిపిఓ అంగన్వాడీ సూపర్వైజర్లు సంబంధిత పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సన్మానం చేసిన

## మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి

## మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి

## ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. చిన్నంబావి మండల పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, శాలువతో మర్యాదపూర్వకంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. చిన్నంబాయి మండలంలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# రోడ్డు ప్రమాదంలో టెక్నికల్ అసిస్టెంట్‌కు గాయాలు

## మానవత్వాన్ని చాటుకున్న ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్

## స్వయంగా వెంట ఉండి ఆసుపత్రికి తరలింపు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరయ్య గాయపడ్డారు. ఈ ఘటన తెలుసుకున్న ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, ఏపీఓ ధనుంజయ రాజు, మానవత్వంతో స్పందించి స్వయంగా ఆసుపత్రికి తరలించడం ప్రశంసనీయంగా మారింది. వివరాల ప్రకారం విధులకు హాజరవుతున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై చిన్నంబావి వైపు వస్తుండగా మార్గమధ్యంలో కుక్కలు గుంపులుగా రోడ్డుపైకి రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఈశ్వరయ్య కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. అధికారిగా మాత్రమే కాకుండా మానవత్వం ఉన్న మనిషిగా స్పందించిన ఎంపీడీవో చర్యలను స్థానిక ప్రజలు, సిబ్బంది అభినందించారు. సత్వర స్పందనతో మానవతా విలువలను చాటుకున్నారని మండల ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఏపీఓ, ఉపాధి హామీ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ శివయ్య, భాస్కర్ రెడ్డి, ఈశ్వర్, ఈసీ వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్ మేకల గోపాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 163 BNSS (సెక్షన్ 144) అమలు




**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ నేపథ్యంలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాల వద్ద తేది: 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 163 దీచీూ (సెక్షన్ 144) అమల్లో ఉంటుందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

**అమలులో ఉండే నిబంధనలు:**

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడరాదు. నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద సంచరించరాదు.పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

## తెలంగాణ బీసీ ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ బీసీ ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ లోని తన నివాసంలోని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్స్ పంపిణీ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పదిహేడవ వ శతాబ్దంలో పశ్చిమ భారతదేశంలో మొఘల్, బీజాపూర్ నిరంకుశ పాలనను ఎదిరించి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడుని, గెరిల్లా యుద్ధ తంత్రాలతో అత్యంత బలమైన శత్రువులను ఓడించి, ప్రజల పక్షాన నిలిచిన ధర్మపాలకుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ పూణేలోని శివనేరి కోటలో షాహాజీ భోంస్లే, జిజాబాయి దంపతులకు చిన్నతనం నుంచే ఆయనలో వీరత్వం, ధర్మం, దైవభక్తిని నూరిపోశారన్నారు.మరాఠా సామ్రాజ్య కేవలం పదిహేడు సంవత్సరాల వయస్సు లో తోర్నా కోటను స్వాధీనం చేసుకుని తన విజయయాత్రను ప్రారంభించారని, కొండన, రాజ్ ఘడ్ వంటి అనేక కోటలను గెలుచుకుని స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారన్నారు గెరిల్లా యుద్ధ తంత్రం గనిమి కావా ఉపయోగించడంలో శివాజీ నిపుణులు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యాలను ఆయన చాకచక్యంగా ఎదుర్కొన్నారు. బీజాపూర్ సర్దార్ అఫ్జల్ ఖాన్‌ను వధించడం, షాయిస్తా ఖాన్‌పై దాడి, ఆగ్రా నుండి చాక చక్యంగా తప్పించుకోవడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం రాయగఢ్ కోటలో శివాజీ పట్టాభిషేకం చేసుకుని



ఛత్రపతి"గా రాజ్యాధికారం చేపట్టారని, తెలిపారు. పరిపాలనలో అష్టప్రధాన మండలి ఎనిమిది మంది మంత్రులు కీలక పాత్ర పోషించింది. స్త్రీల పట్ల అత్యంత గౌరవం, పరమత సహనం, తన సైన్యంలో ఇతర మతస్తులకు ఉన్నత స్థానాలు కల్పించడం ఆయన వ్యక్తిత్వంలోని ప్రత్యేకతలు,ఛత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు, ఆదర్శ నాయకుడు, ప్రజా సంక్షేమాన్ని కాంక్షించిన ధర్మమూర్తి. ఛత్రపతి శివాజీ యాభై వేల బలగంతో దక్షిణ రాష్ట్రాల దండయాత్రచేసి వెల్లూరు, గింగీలను సొంతం చేసుకున్నాడు.యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచారు. ఛత్రపతి శివాజీ భారతదేశాన్ని మొఘలుల బారి నుండి విముక్తి చేసి, మరాఠా సామ్రాజ్యానికి పునాది వేసి మొఘలులకు వ్యతిరేకంగా యుద్ధానికి పోరాడిన వ్యక్తి చత్రపతి శివాజీ అని కొనియాడారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా యాదవ సంఘం నాయకులు మార్కం సుధాకర్ యాదవ్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యకు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమశీలో తెలంగాణ బీసీ ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య . డాక్టర్ అరుణ్ కుమార్ . బీసీ సంఘాల నేతలు నాయకులు రమేష్ , యూత్ బీసీ కార్పొరేషన్ సతీష్ .సుధాకర్ . తదితరులు పాల్గొన్నారు.

# మాల డా,, జగదీశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ నాయకులు

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

వెన్నచర్ల గ్రామంలో మాల మారేడు జగదీశ్వర్ అకాల మరణం చెందడం జరిగింది, ఈ విషయం తెలుసుకుని గ్రామ వార్డు మెంబెర్స్ కోళ్ల సుదర్శన్,వడ్డే చెన్నమ్మ సుల్తాన్ వంగూరి స్వామి, గ్రామ అధ్యక్షులు కుంటిపిల్ల రాముడు తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# వరి,మామిడి,కొబ్బరి పంటలను పరిశీలించిన కేంద్ర వ్యవసాయ బృందం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ , ఫిబ్రవరి 20.**

బయ్యారం మండలంలోని కోటగడ్డ,ధర్మాపురం గ్రామాలలో వరి, మామిడి,కొబ్బరి పంటలను కేంద్ర వ్యవసాయ శాఖకు చెందిన కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్ర అధికారులు శుక్రవారం పరిశీలించారు.(సిఐపిఎంసి)హైదరాబాద్ ఇంచార్జి వెంకటరెడ్డి, హొన్నప్పగౌడ,ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ శంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ల బృందం వరిలో కాండం తొలుచు పురుగు,ఆకు ముడత పురుగులను గమనించి వాటి నివారణకు ఎకరాకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పి 400 గ్రాములు,క్లోరాంట్రానిప్రోల్ 18.5% ఎస్సి 60 మి.లీ.పిచికారి చేసుకోవాలని సూచించారు.అలాగే సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన లోతుదక్కులు,కాలి బాటలు,లింగాకర్షక బుట్టలు,నాట్లు వేసే సమయంలో ఆకు కొనాలని తుంచి నాటుకోవటం వంటి వాటిని అలవాటు చేసుకోవాలన్నారు. పురుగు మందులు పిచికారి చేసే సమయంలో ప్రతి ఒక్కరూ మాస్క్ వేసుకోవాలని,జాగ్రత్తగా వివేకంతో పురుగు మందులు వాడాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క బృందాన్ని కొత్తపేట వ్యవసాయ విస్తరణ అధికారి జి.నాగరాజు సమన్వయం చేశారు.






# వెస్ట్ క్రాంతి కాలనీ కాల్చరల్ అసోసియేషన్ నూతన సభ్యులను సన్మానించిన

## మాజీ కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఫిబ్రవరి 20**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9 వ డివిజన్ మేడిపల్లి వెస్ట్ క్రాంతి కాలనీ కాల్చరల్ అసోసియేషన్(281/2024) గౌరవ అధ్యక్షులు క్రిష్ణయ్య గౌడ్, మల్లారెడ్డి నూతన అధ్యక్షులుగా కోతోల్లా నర్సింహులు,ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, అశోక్ రెడ్డి, తిరుమలేష్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణ స్వామి కార్యనిర్వాహన అధ్యక్షులు శివ రాజ్, హీరా లాల్ నాయక్,కోశాధికారిగా సురేందర్ రెడ్డి గార్లు ఎన్నికైయ్యారు. అశోషియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ని కలిశారు, ఈ సందర్బంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో తో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లొ కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఫిబ్రవరి 20**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్లో పరిధిలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి , మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్ , మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, ప్రజలు, భక్తులు, తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

## - సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 20.**


పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యంతోనే లభిస్తుందని జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ. అన్నారు.శుక్రవారం గ్రామ పరిశుభ్రతలో భాగంగా జగ్గుతండ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి స్థానిక బంజారా తండ గ్రామంలోనీ పదో వార్డులో పర్యటించారు.ఎన్నో రోజుల నుండి అపరిశుభ్రంగా డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని పరిశుభ్రం చేయించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యాలు కూడా మంచిగా ఉంటాయని అన్నారు.అలాగే గ్రామంలో గత కొంతకాలంగా సోలార్ లైట్లు వెలగకపోవడంతో దానికి సంబదించిన సాంకేతిక నిపుణులను పిలిపించి లోపాలను సరిచేపించి త్వరలో రిపేర్ చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాఘవేంద్ర,యెలుగేటి సునీల్,గుర్రం సాయి,బంజారా తండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం/ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


**నేషనలిస్ట్ వాయిస్ రుద్రంగి**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కళను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ఆనంద బాష్పలతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు....



# రైతు భరోసా పై స్పష్టమైన ప్రకటన చేయాలి

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులు యాసంగి రైతు భరోసా స్పష్టమైన ప్రకటన చేయాలని బీజేపీ మండల సీనియర్ నాయకుడు కే.సోమశేకర్ గౌడ్ ప్రశ్నించారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని రూ. 3 వేలు ఎగ్గొట్టి గత వానాకాలంలో కేవలం 6 వేల చొప్పున ఎకరాకు రూ 12 వేలు రైతు ఖాతాలో నగదు జమ చేసి చేతులు దులుపుకొవడం హేయమైన చర్య అన్నారు. ముఖ్యంగా యాసంగి సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కాంగ్రెస్ సర్కార్ రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.అంతేకాకుండా గతంలో వ్యవసాయ యోగ్యమైన భూములకి రైతు భరోసా ఇస్తామని ఈ యసంగిలో సాటిలైట్ మ్యాపింగ్ తో సాగుభూమి చిత్రాలు గుర్తించి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా వారి ఖాతాలో నగదు జమ చేస్తామని సర్కారు మెలిక పెట్టడం విడ్డూరమన్నారు. సంక్రాంతికి భరోసా అందిస్తామని అదమరిచి మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కూడా ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం చూస్తూ ఉంటే ఈ సారి కూడా యాసంగి సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టేటట్లు ఉంది అని అనుమానం వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు పూర్తి అయిన కూడా రైతు భరోసా డబ్బులు ఇవ్వనందుకు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ద్వారా డబ్బులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఖరీఫ్,యాసంగి తో సంబంధం లేకుండా పంటలు సాగు చేసే భూములకు ఎకరాకు రూ.12 వేల రైతు భరోసాను సరి అయిన సమయంలో రైతుల ఖాతాలలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆదిలాబాద్ బ్లాక్ ఆత్మ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలోఆడే గజేందర్

**జన్నారం 20 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్ )**

రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతికి "ఆత్మ "ముఖ్యమైన వేదికగ పనిచేయాలనిబోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డే ఆడే గజేందర్ పేర్కొన్నారు.శుక్రవారంఆదిలాబాద్ బ్లాక్ ఆత్మ చైర్మన్‌గా గిమ్మ సంతోష్ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం మావల మండలంలోని రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి తో కలిసి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గిమ్మ సంతోష్ రావు ని శాలువాతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాగజేందర్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతికి ఆత్మ (ఆూహీూ) ముఖ్యమైన వేదికగా పనిచేయాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగం బలోపేతం అయితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుందని అన్నారు. నూతన చైర్మన్ నాయకత్వంలో రైతులకు మెరుగైన సేవలు అందించాలన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్స్, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.






# ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ సమావేశం

## - ఎంపీడీవో శ్రీనివాసులు

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి :గ్రామపంచాయతీ పరిపాలన విధానం తెలిసేందుకు ప్రభుత్వ ఆదేశాల అనుసారం శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ సమావేశం మండల పరిధిలోని దాసు పల్లి గ్రామంలోని రైతు వేదిక లో ఎంపీడీవో శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డ్ సభ్యులకు టిఓటి లు పంచాయతీరాజ్ చట్టం -2018 ముఖ్యంశాలుఆదర్శ గ్రామం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక,లే అవుట్ మరియు బిల్డింగ్ అనుమతుల గురించి గ్రామపంచాయతీ విధులు బాధ్యతలు సర్పంచ్ ఉప సర్పంచ్ విధులు బాధ్యతలు మొదలైన సమావేశాల పై సంపూర్ణమైన శిక్షణ ఇవ్వ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు తోపాటు ఎంపీవో వెంకట్, టీఓటీ లు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.





## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ - విద్యార్థులకు బోధించిన ఎమ్మెల్యే

**జన్నారం 20 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

ఉట్నూర్ మండలం కన్నాపూర్ గ్రామ పంచాయతీ లోని పాఠశాలను శుక్రవారం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు బోధన చేశారు , లెక్కలు నేర్పించారు విద్యార్థులంతా శ్రద్ధతో చదువుకోవాలన్నారు . ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి చదువుతో పాటు అన్ని నైపుణ్యాల్లోనూ తత్వంతో చదువుకోవడానికి కృషి చేయాలన్నారు.



# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోని 116 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన రెండో విడత శిక్షణా తరగతులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ప్రభుత్వం మహిళా శక్తికి మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. మహిళా సర్పంచులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో నిధులు, విధులను పారదర్శకంగా వినియోగిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు.గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పారదర్శక పాలన ద్వారా రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని సూచించారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. వినూత్న ఆలోచనలతో పలెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని కలెక్టర్ తెలిపారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు. రెండో విడతలో కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, చారకొండ, వంగూరు మండలాలకు చెందిన 116 మంది సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ స్కూల్ నందు పోక్సో చట్టం, ఉమెన్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజ్, పై అవగాహన




**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

జిల్లా ఎస్పీ.డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా షీ టీం బృందం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ స్కూల్ నందు ఈవిటీజింగ్, పోక్సో చట్టం, ఉమెన్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజ్, సైబర్ క్రైమ్,డయల్ 100 వంటి వాటి గురుంచి అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు,విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని , ప్రయాణం చేసే అమ్మాయిలు, మహిళలు కచ్చితంగా "ు సేఫ్ " యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ప్రయాణంలో ఉన్నపుడు తప్పకుండా యాప్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా లో రద్దీ ప్రదేశాలలో షి టీం బృందంతో నిరంతర పర్యవేక్షణ ఉందని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వారి సమస్యలు, వివరాలు పోలీసులకు తెలుపుతే తక్షణ సహాయం అందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పద్మ, వెంకటయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రగతి నగర్ లో నారాయణరెడ్డి పార్క్ స్థలం కబ్జా

## వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్

## హైడ్రాకు బిఎస్ఎస్ఎఫ్ ప్రెసిడింగ్ మెంబర్ ఆశాజ్యోతి నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మల్యాల ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20(నేషనలిస్ట్ వాయిస్):**

నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ సర్వేనెంబర్ 312, 313 కోలన్ నారాయణ రెడ్డి పార్క్ లో సుమారుగా 500 గజాలు ఆక్రమించుకుని భారీ భవనం నిర్మించారు అని ఆశాజ్యోతి నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాల ఆరోపించారు. శుక్రవారం హైడ్రా కమిషనర్ కు కలిసి ఫిర్యాదు చేసిన సందర్భంగా రమణి మాల్యాల మాట్లాడుతూ..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ వాళ్ళు వచ్చి విచారణ జరిపి వెళ్లారని , కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. అదే భవనాన్ని ఆనుకుని ఉన్న మూడు స్థలాలకు కూడా అనుమతి తెచ్చుకున్నట్టు సమాచారం ఉందని,పార్కుని ఆక్రమించుకుని 500 గజాలు ఆక్రమణ జరిగిన భవనంలో 10 కుటుంబాలు నివసిస్తున్నాయి అని తెలిపారు. అది అక్రమ భవనమని తెలిసి కూడా వాళ్ళు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వారికి వెంటనే నోటీసులు జారీ చేసి అక్రమ భవనాన్ని కూల్చి ఏదైతే 500 గజాలు ఉందో పార్క్ కి అప్పగించాలని కోరారు . కొత్తగా ఆ బిల్డింగ్ ని అనుకుని ఉన్న వరుసగా మూడు ప్లాట్ ఓనర్స్ కూడా అదే విధంగా పార్కుని ఆక్రమించుకుని ఆ బిల్డింగులు కట్టడానికి తయారవుతున్నారు కాబట్టి వెంటనే హైడ్రా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.




# నల్లమలలో అరుదైన నక్షత్రపు తాబేలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అభయారణ్యంలో అరుదైన నక్షత్రపు తాబేలు లభించింది. ఇటీవల అటవీ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంతో పెద్ద మొత్తంలో గడ్డి దగ్ధమవడంతో చిన్న జంతుజాలం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది.ఐటీడీఏ మెడికల్ ఆఫీసర్ డా. కళ్యాణ్ సాగర్ బ్రహ్మగిరి నుండి అచ్చంపేటకు వస్తుండగా నల్లమల అటవీ ప్రాంతం మధ్యలో రోడ్డు దాటుతున్న భారీ పరిమాణంలో ఉన్న నక్షత్రపు తాబేలు ఆయనకు కనిపించింది. సమీపంలో మంటలు వ్యాపిస్తున్నాయని గమనించిన ఆయన వెంటనే తాబేలను రక్షించి అచ్చంపేట అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. అటవీ అధికారులు మాట్లాడుతూ నక్షత్రపు తాబేలు అంతరించిపోతున్న అరుదైన జాతికి చెందినదని, నల్లమలలో కొద్దికొద్దిగా మాత్రమే సంచరిస్తుందని తెలిపారు. అటవీ అగ్నిప్రమాదాల సమయంలో వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎఫ్ఆర్ఓ అబ్దుల్ సుగూర్, ఎఫ్ఎస్వో నరేంద్ర అభినందించారు.





# ప్రాణం గుప్పిట్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ద్విచక్ర వాహనాదారులు

### ఎంత మంది నాయకులు మారిన చిన్నకోర్వోల్ గ్రామం పై కనికరం లేకపాయే

### చిన్నకోర్వోల్, సూరిపల్లి గ్రామాల మధ్య రోడ్డు పనులు ప్రారంభం ఎప్పుడు?

**నెక్కొండ 20 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

నెక్కొండ మండలమనకు కూత వేటు దూరంలో ఉన్న చిన్నకోర్వోల్ గ్రామం అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉంది. రాజకీయాలు మారిన, రాజకీయ నాయకులు మారిన చిన్నకోర్వోల్ గ్రామము అభివృద్ధికి మాత్రం నోచు కోలేదనే విషయము స్పష్టంగా కనిపిస్తుంది. చిన్నకోర్వోల్ గ్రామ ప్రజలకు ఎటువైపు వెళ్లాలన్న చిన్నకోర్వోల్ గ్రామం నుండి వయా సూరిపల్లి గ్రామం ద్వారానే వెళ్లాలి. చిన్నకోర్వోల్ గ్రామం నుండి సూరిపల్లి గ్రామం వరకు రహదారి పై పూర్తిగా కంకర రాళ్లు తేలి గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు ఇటీవల భారీ వర్షాలు కురవడంతో మధ్యలో మూడు చోట్ల రోడ్డు తెగి వెడల్పు దగ్గర ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. చిన్నకోర్వోల్ గ్రామం నుండి నిరంతరం పాఠశాల, కళాశాల విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనదారులు వందల మంది ప్రయాణిస్తూ ఉంటారు. గ్రామానికి ప్రతిరోజు వివిధ పాఠశాలల బస్సులు ఉదయం, సాయంత్రం ప్రయాణిస్తూ ఉంటాయి. రోడ్డుపై కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో తరచూ వాహన దారులకు ప్రమాదాలు జరుగు తున్నాయి. ఇక పాఠశాల బస్సులు అయితే చెప్పవలసిన అవసరం లేదు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని అటు విద్యార్థులు, ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు, వాహనదారులు ప్రాణం గుపిట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. అయితే చిన్నకోర్వోల్, సూరిపల్లి గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణ పనులను ప్రస్తుత నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేసి ఆరు నెలలు దాటింది. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలక్షన్ కోడ్ అయిపోగానే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికలు అయిపోయి దాదాపు మూడు నెలలు కావస్తుంది. శంకుస్థాపన చేసిన రోడ్డు పనులు ప్రారంభించడానికి





జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చొరవ తీసుకొని రోడ్డు పనులు ప్రారంభించాలని చిన్నకోర్వోల్ గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రిమండలిలో రేషన్ డీలర్ల గురించి చర్చించి మాకు న్యాయం చేయాలి

### ఐదువేల గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలి

### రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అచ్చంపేట తాలూకా కొండారెడ్డి పల్లె గ్రామము నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు మనవి చేయడం ఏమనగా రేషన్ డీలర్లకు చాలీచాలని కమీషన్తో ఎంతో కష్టపడుతూ మన మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పనిలో కూడా మన శాసనసభ్యు ల ప్రభుత్వ అధికారుల ఆదేశానుసారం నడుచుకుంటూ నిజాయితీగా మన ప్రభుత్వం రేషన్ షాపులకు సప్లై చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ నిజాయితీగా చేస్తున్నాము ఏ ఒక్క వినియోగదారునికి ఇబ్బంది కలుగకుండా బియ్యం పంపిణీ చేయుచున్నాము కానీ మాకు రోజుకు రెండు వందల రూపాయలు కూడా కమిషన్ ద్వారా మిగలడం లేదు పల్లె ప్రాంతాలలో ప్రజలు చాలామంది పట్టణాలలో తీసుకుంటున్నారు పల్లెటూర్లలో మరియు రేషన్ డీలర్ల పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నది తమరికి పల్లెటూరు జీవితాలు పేద డీలర్లు అన్ని విషయాలు తమరి దృష్టికి కూడా తెచ్చినాము మాకు మన కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే 5000 గౌరవ వేతనం ఇస్తూ కమిషన్ పెంచుతామని మాట ఇచ్చినారు .కానీ మన ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్నది కానీ మా రేషన్ డీలర్లకు ఏమి ఇప్పటివరకు కమిషన్ పెంచలేదు వేతనం ఇవ్వలేదు మేము ఈ రేషన్ డీలర్ పనిచేస్తూ వేరే ఒక ఏ పని చేసుకోవడం కూడా వీలు కాదు కావున రేషన్ డీలర్ కుటుంబం పోషించుకోవడానికి పెరిగిన ధరలు తమరికి మన ప్రభుత్వానికి అన్ని తెలుసు కావున ఇప్పుడు మంత్రిమండలిలో రేషన్ డీలర్ల గురించి చర్చించి మాకు న్యాయం చేయగలరని మనవి చేయుచున్నాము మరియు ప్రతి డీలర్ కు గోదాం నుండి వచ్చే బియ్యం ప్రతి బస్తాకు ఒక కిలో పైబడ తరుగు వస్తున్నది ఎన్ని కష్టాలు నష్టాలు భరిస్తూ రేషన్ షాపులు నడిపిస్తున్నాము ప్రతి ఒక్క గోదాంలో వే బ్రిడ్జి కాంటాలు పెట్టించి డీలర్లకు న్యాయం చేయగలరు గత 30 సంవత్సరాల నుండి రేషన్ షాపులు ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రజా పంపిణీ చేస్తున్న మన రేషన్ డీలర్లకు కూడా న్యాయం చేయగలరని మనవి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ న్యాయం చేస్తున్నారు కానీ ఒక్క రేషన్ డీలర్లకు మాత్రము ఎలాంటి సహకారము అందలేదు దయవుంచి మేమంతా మీ బిడ్డలమే కావున దయవుంచి మాకు తమరి ఇస్తామన్నా 5 ఐదు వేల గౌరవ వేతనం ఇస్తూ కమిషన్ పెంచవలసిందిగా కోరుకుంటున్నాము నాగర్ కర్నూల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా ఉపాధ్యక్షులు రఘురాములో జిల్లా సంఘం నాయకులందరూ అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు అందరూ రేషన్ డీలర్లు తెలియజేశారు.

# మార్లవాయి రాయి సెంటర్ సార్మెడీ జూగ్నక దేవురావు మృతి,ఆదివాసీ సమాజానికి తీరని లోటు

### - డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 20 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

జైనూర్ మండలం మార్లవాయి రాయి సెంటర్ సార్మెడీ,మాజీ ఎంపీటీసీ సభ్యుడు జూగ్నక దేవురావు గుండెపోటుతో మృతి చెందడం ఆదివాసీ సమాజానికి తీరని లోటని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. విషయం తెలుసుకున్న ఆమె గురువారం రాత్రి మార్లవాయి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి దేవురావు పార్థివ దేహానికి నివాళు లర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మార్లవాయి గ్రామ అభివృద్ధికి దేవురావు చేసిన సేవలు ఎనలేనివని, ఆదివాసీ హక్కుల సాధన కోసం ఆయన ఎప్పుడూ చురుకుగా పనిచేసేవారని గుర్తుచేశారు.ప్రజాప్రతినిధిగా, ఉద్యమకారుడిగా, సామాజిక కార్యకర్తగా గత ఇరవై ఏళ్లుగా సార్మెడీ హోదాలో ఈప్రాంత ప్రజల కోసం అంకితభావంతో సేవలందించిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మృతి ఆదివాసీ సమాజానికి మాత్రమే కాకుండా, మొత్తం ప్రాంత ప్రజలకు పెద్ద లోటని సుగుణక్క అన్నారు.సుగుణక్క వెంట పలువురు ఆదివాసి పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.







# రెండవ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన గాజుల రాజమల్లయ్య!!

### - అంజన్న మొక్కు చెల్లించిన అభిమాని నిట్టూరి అనిల్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-20 నేషనలిస్ట్ వాయిస్**

ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణానికి చెందిన నిట్టూరి అనిల్, కౌన్సిలర్ అభ్యర్థి గాజుల రాజమల్లయ్య గెలిస్తే కొండగట్టు అంజన్నకు నూట ఒకటి కొబ్బరికాయ కొడతానని మొక్కుకోవడం జరిగింది.దానిలో భాగంగా శుక్రవారం కొండగట్టు అంజన్న దర్శించుకుని, మొక్కు లు చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ రెండవ వార్డ్ కౌన్సిలర్ గెలవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అంజన్న దీవెనలు గాజుల రాజమల్లయ్య పై ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే మా అన్న వార్డు అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని కోరుకుంటున్నట్లు వ్యక్తం చేశారు..





# పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన

### వెరిఫికేషన్ టీం లీడర్ మండలం విద్యాధికారి శ్రీ ఎండి బషీర్ అహ్మద్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన భాగంగా శుక్రవారం వెరిఫికేషన్ టీం లీడర్ మండలం విద్యాధికారి శ్రీ ఎండి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ అంబటిపల్లి జెడ్పి హెచ్ ఎస్ లింగాల బాలికల ఆశ్రమ పాఠశాల లింగాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలించడం జరిగింది. ఈ బృందంలో సంబంధించిన ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా రమేష్ అష్రఫ్ ధరమ్ సింగ్ ప్రభాకర్ రావు నరసింహా రామచంద్రం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. శనివారం గురుకుల పాఠశాల లింగాల మహాత్మ జ్యోతిబాపూలే అంబటిపల్లి కస్తూర్బా పాఠశాల లింగాలను సందర్శించడం జరుగుతుంది.






# సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యం!

### - రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ జాగృతి

### - తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-20 నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో సబ్బండ వర్ణాల కోసం సామాజిక తెలంగాణ లక్ష్యంగా అధినేత్రి కవిత ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని, తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోపెద్దపల్లి జిల్లా జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రూపు సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం విస్మరించి ప్రచార అర్బటాలలో మునిగి తేలుతున్నాయన్నారు. తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన రాజలేని పోరాటం చేస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి బలపరిచిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను ప్రజలు గెలిపించడం శుభ పరిణమమన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో జాగృతి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పెద్దపెల్లి జిల్లాలో జాగృతి అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పదమూడు మండలాల్లో రిజర్వేషన్లకు అనుకూలంగా అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని స్థానిక నాయకులకు సూచించారు. అనంతరం సుల్తానాబాద్ కు చెందిన యువ న్యాయవాదులు కరుణాకర్, ప్రశాంత్ లు జాగృతి పార్టీలో చేరగా వారికీ జాగృతి కండువా కప్పి రూపు సింగ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయం కార్యదర్శి పొన్నమనేని బాలాజీ రావు, నాయకులు బొంగోని శంకరయ్య,సలేంద్ర కొమరయ్య,ఆవుల రాజేష్ యాదవ్, నిట్టూరి కవిత రాజు తదితరులు పాల్గొన్నారు..



# ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

### - సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి:మండల కేంద్రంలోని ఎత్తపు వంశస్తుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ తల్లికి గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. దేవాలయ ప్రాంగణంలో స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, త్రాగునీటి సౌకర్యంతో పాటు మంచినీళ్ళ బావిలో ఉన్న చెత్త చెదారం తొలగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొమ్ము శ్రీనివాసులు, మక్బుదు, సొంటె మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ నుండి ఇనుము దొంగతనం

**(నేషనలిస్ట్ వాయిస్ ) ఫిబ్రవరి 20,పినపాక ప్రతినిధి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, అమ్మగారిపల్లి వద్ద ప్రముఖ ఎల్ అండ్ టి కంపెనీ నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ వద్ద ఎల్ అండ్ టీ స్టాక్ యార్డ్ నుంచి ఇనుప సామాగ్రి ని అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన నేలపట్ల రవీందర్ రెడ్డి అనే వ్యక్తి దొంగతనం చేసి పారిపోతుండగా అమ్మగారికి పల్లి వద్ద అధికారులు పట్టుకున్నారు.. ఇనుము సుమారు 80 వేల రూపాయలు విలువ ఉంటుందన్నారు.. అట్టి సరుకును ట్రాక్టర్ తో పాటుగా పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. దీనిపై సెక్యూరిటీ జనరల్ మేనేజర్ జయంతో చక్రవర్తి ఫిర్యాదు పై కేసు నమోదు చేయనైనది అని సీ ఐ అశోక్ రెడ్డి తెలిపారు.. ఈ సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ నుండి గతంలో అనేక మార్లు టన్నుల కొద్దీ ఇనుము ను దొంగిలించి, మణుగూరులో , పాత ఇనుమ కొట్టు లో అమ్ముకుని లక్షలాది రూపాయలు అర్జించినట్టు ప్రజలు అనుకుంటున్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి:తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెల్కపల్లి మండలానికి సంబంధించిన ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను అందిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.



# జన్నారం మండల పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం నూతన అధ్యక్షుడిగా కానగంటి శివలింగు

**జన్నారం 20 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్ )**

జన్నారం మండలంలోని పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎంబడి సత్యం, అధ్యక్షులుగా కానగంటి శివలింగు, ప్రధాన కార్యదర్శిగా గూడ అశోక్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియ మంచిర్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు బొడ్డు శంకర్, ప్రధాన కార్యదర్శి చుంచు రాజకిరణ్, బొడ్డు తిరుపతి, సంగా మనయ్య, చెల్లా విశ్వం, పయ్యావుల ముని ఆధ్వర్యంలో సజావుగా సాగింది. సంఘ ఐక్యతను ప్రతిబింబించే విధంగా ఎటువంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికలు పూర్తి కావడం విశేషంగా నిలిచింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కానగంటి శివలింగు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతలో చైతన్యం కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. సంఘం బలోపేతానికి అందరి సహకారం అవసరమని, పరస్పర ఐక్యతతో ముందుకు సాగితే మరింత పురోగతి సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. తమ సంఘం కార్యాలయ నిర్మాణానికి తాను గుంట నర భూమిని నిరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులు ఎంబడి సత్యం మాట్లాడుతూ సంఘ పరంపరలను కాపాడుతూ కొత్త కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి గూడ అశోక్ సంఘ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల పురగిరి క్షత్రియ (పెరిక) సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు , పెద్దలు, యువకులు, మహిళా సభ్యులు విస్తృతంగా పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నికపై పురగిరి క్షత్రియ కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన బాధ్యతలు చేపట్టిన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.





# ప్రైవేట్ & కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు వెంటనే హాల్ టికెట్లు జారీ చేయాలి

## - విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోకండి - ABVP కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

విద్యను వ్యాపారంగా మార్చి హాల్ టికెట్లు ఆపడం అన్యాయం -- తక్షణమే జారీ చేయాలి అని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి (ఖాదీ×జు) ఇంటర్ పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లను ఇటీవలే విడుదల చేసింది. పరీక్షలు ఫిబ్రవరి 25/26 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కానీ, ప్రైవేట్ మరియు కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఫీజు ఆలస్యం, అదనపు ఫీజులు వసూలు చేయడం వంటి కారణాలతో వందలాది మంది విద్యార్థుల హాల్ టికెట్లను ఇంకా జారీ చేయకుండా ఆపేస్తున్నారు . ఇది విద్యార్థుల హక్కులకు, వారి భవిష్యత్తుకు తీవ్ర భంగం కలిగిస్తోంది. ఇంటర్ బోర్డు హాల్ టికెట్లను కళాశాల లాగిన్‌లలో అందుబాటులో ఉంచినా, తల్లిదండ్రుల వాట్సాప్‌కు పంపినా -- కొన్ని కళాశాలలు వాటిని విద్యా ర్థులకు అందజేయడం లేదు. ఫలితంగా, సుమారు 300 మందికి పైగా విద్యార్థులు (మరియు ఇంకా ఎక్కువ మంది) పరీక్షలు రాయలేకపోతారనే ఆందోళనలో ఉన్నారు. ఇది విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థులను బెదిరించే, బ్లాక్‌మెయిల్ చేసే చర్యగా మారింది...

**మా డిమాండ్లు:**

ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు తక్షణమే అన్ని హాల్ టికెట్లను విద్యార్థులకు అందజేయాలి. ఫీజు ఆలస్యం పేరుతో హాల్ టికెట్లు ఆపడం కఠినంగా నిషేధించాలి. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు -- ఇలాంటి కళాశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలి. అవసరమైతే లైసెన్స్‌లు రద్దు చేయాలి. హాల్ టికెట్లు రాని విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించి, పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి. విద్య అనేది హక్కు -- వ్యాపారం కాదు. విద్యార్థుల ఏడాది కష్టాన్ని, భవిష్యత్తును బలిచేసే చర్యలను ఏబీవీపీ ఖండిస్తుంది. తక్షణమే సమస్య పరిష్కారం కాకపోతే, పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపట్టవలసి వస్తుంది.

విద్యార్థుల హక్కులు కాపాడండి
హాల్‌టికెట్లు ఇవ్వండి



కార్పొరేట్ మాఫియాబిఆపండి
సంప్రదించాల్సిన వ్యక్తి:
ఆపేరు : పూసల విష్ణు
బాధ్యత : కరీంనగర్ జిల్లా కన్వీనర్
సంస్థ పేరు -- ABVP కరీంనగర్
మొబైల్: 8978927971

# యూరియా యాప్ వినియోగంతోనే యూరియా పంపిణీని సమర్థవంతంగా రైతులకు అందజేయాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

రైతులకు యూరియా పంపిణీని సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. యూరియా సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అధికారులతో యూరియా పంపిణీని, యాప్ వినియోగం పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో యూరియా పంపిణీ యాప్ వినియోగం, ఫార్మర్ ఐడీ నమోదు పురోగతిపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో మండలాల వారిగా చర్చించారు. జిల్లాలో జనవరి 29 నుండి అమల్లోకి వచ్చిన యాప్ ద్వారా ఇప్పటివరకు 45,972 మంది రైతులు 2,09,000 యూరియా బ్యాగులను కొనుగోలు చేయగా, 9,405 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరిగినట్లు తెలిపారు. రైతులు అవసరమైన కోటాను ఇంటి వద్ద నుంచే ముందస్తుగా బుక్ చేసుకుని పొందుతున్నారని చెప్పారు. గత 2024-25 సంవత్సరంలో ఇప్పటివరకు 24,876 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయగా, ప్రస్తుత 2025-26 సంవత్సరంలో ఇప్పటివరకు 33,555 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేసినట్లు వెల్లడించారు. జిల్లాకు అవసరమైన 20 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నేరుగా యూరియా తీసుకున్న రైతులు మళ్లీ యాప్ ద్వారా నమోదు చేసుకుంటే అలాంటి వారిని గుర్తించి జాగ్రత్తగా పంపిణీ చేయాలని సూచించారు. అవసరానికి మించి యూరియా అందజేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో



3,28,381 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు 1,82,760 మంది మాత్రమే ఫార్మర్ ఐడీ నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. 100 శాతం ఫార్మర్ ఐడీ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయడానికి, పంటలను విక్రయించడానికి మరియు పీఎం కిసాన్ తదుపరి విడత లబ్ధి పొందేందుకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి అని తెలిపారు. ఫార్మర్ ఐడీ నమోదు కోసం రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కు లింక్ చేసిన మొబైల్ నెంబర్‌తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. నమోదుపై తలెత్తే సాంకేతిక సమస్యలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# నేడు సమత డిగ్రీ కళాశాల లో జాబ్ మేళా

**తొర్రూరు, 20ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు లోని సమత డిగ్రీ కళాశాల లో ప్రముక ప్రథమ సంస్థ ఆధ్వర్యం లో 10వ తరగతి ,ఇంటర్ ఐ.టి.ఐ , డిగ్రీ చదువుకున్న పాస్ లేద ఫెయిల్ ఐనటువంటి నిరుద్యోగ యువతీ యువకుల కోసం నేడు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, జాబ్ మేళా నిర్వహించ బడును, అసక్తి గల అభ్యర్థులు పూర్తి బయోడేటా ఫారం, ఐ.డి.ప్రూఫ్ తీసుకొని విద్యార్థులందరూ రాగలరు. ఈ సదవకాశంను వినియోగించు కోవలసిందిగా కోరుతు, యువతకు తామే శిక్షణ ఇచ్చి జాబు లోకి చేర్చుకోవడం జరుగుతుంది. కావున విద్యార్థులు అందరూ వినియోగించుకోవాల్సిందిగా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి తెలిపారు, అసక్తి గల యువత 9063484855నెంబర్ నీ సంప్రదించాలని కోరారు.



# పూర్వ విద్యార్థులందరూ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొనండి

## కండె సాయిశంకర్, ఆచార్యుల కో-ఆర్డినేటర్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

తేదీ 22.02.2026 ఆదివారం ఉదయం 9.30 గంటల కు "బృందావన్ గార్డెన్, అప్పన్నపల్లి, పాలమూరు" లో జరిగే """పాలమూరు విభాగ్ స్థాయి పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనం""" లో పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు, పూర్వ ప్రబంధ కారిణి తో పాటు ప్రస్తుత ఆచార్యులు, ప్రస్తుత ఆచార్యులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని... పాలమూరు విభాగ్ ఆచార్యుల కో-ఆర్డినేటర్ శ్రీ కండె సాయశంకర్ ఒక ప్రకటన లో తెలిపారు. పాలమూరు విభాగ్ పూర్వ విద్యార్థి పరషత్ అధ్యక్షులు మరియు వందేమాతరం పౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ యద్మ మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం లో ఉమ్మడి పాలమూరు జిల్లా లోగల శ్రీ సరస్వతీ శిశు మందిరాలలో చదివిన దాదాపు 30 వేలకు పైగా విద్యార్థులు చదివి ప్రస్తుతం అనేక రంగాలలో ఉన్నత స్థాయిలలో, విదేశాల్లో వున్నవాళ్లు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పూర్వ విద్యార్థులందరూ అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని, ఆనాడు విద్యాబుద్ధులు, సంస్కృతి సాంప్రదాయలను నేర్పిన గురువుల ఆశీస్సులు పొందాలని పూర్వ విద్యార్థులందరినీ కోరడమైనది. ఈ కార్యక్రమం లో పాలమూరు ఎంపీ అరుణ , శిశు మందిర్ పూర్వ విద్యార్థి మరియు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వాకాటి తదితరులు పాల్గొంటున్నారు.

# పరీక్షల నిర్వహణలో జాగ్రత్తలు తప్పనిసరి, డిఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) ఏ రమేష్ కుమార్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంట్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను సజావుగా, పారదర్శకంగా మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని డిఇఓ సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో పదో తరగతి పరీక్షల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి పలు ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రశ్నాపత్రాల రహస్యత మరియు భద్రత, సమయపాలన, సిబ్బంది బాధ్యతలు, పర్యవేక్షణ విధానాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ....., ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడా బెంచీలు, శుభ్రమైన మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య సదుపాయాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని హెచ్చరించారు. పరీక్షల గోప్యతను కాపాడటంలో చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు సమయానికి కేంద్రాలకు చేరేలా, సీల్స్ దెబ్బతినకుండా కట్టుదిట్టమైన భద్రతా



చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరీక్షల సమయంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులకు తావులేకుండా పర్యవేక్షణ బలపరచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, మొబైల్ ఫోన్ల వినియోగంపై నియంత్రణ వంటి అంశాలపై కూడా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని డిఇఓ పిలుపునిచ్చారు. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేసి, జిల్లా స్థాయిలో పదో తరగతి పరీక్షలు ఆదర్శవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కి డిస్ క్వాలిఫికేషన్ పై నైతిక అర్హత ఉందా? - గడిల శ్రీకాంత్ గౌడ్ ప్రశ్న

**పటాన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్**

ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ డిస్‌క్వాలిఫికేషన్‌పై కాంగ్రెస్ ప్రెస్‌నోట్ విడుదల చేసిన సందర్భంగా, పార్టీకి ఆంటీ–డిఫెక్షన్‌లో మాట్లాడే నైతిక హక్కు ఉందా అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ, న్యాయవాది గడిల శ్రీకాంత్ గౌడ్ ప్రశ్నించారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినప్పుడు స్పీకర్ డిస్క్వాలిఫై చేయకపోవడం ద్వంద్వమా అని, ఇది 'దయ్యాలు వేదాలు'లా ఉందని విమర్శించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల డిఫెక్షన్‌పై స్పీకర్ మౌనంపార్టీ ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయలేదు.అసెంబ్లీ స్పీకర్ పదవి దుర్వినియోగం!గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజల కళ్లెదుట 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఆధారాలు ఉన్నా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి అధికారాన్ని దుర్వినియోగం చేసి వారిని డిస్క్వాలిఫై చేయలేదు" అన్నారు. ఇప్పుడు మున్సిపల్ కౌన్సిలర్ విషయంలో డిస్‌క్వాలిఫికేషన్ కోరడం విడ్డూరత అని, మున్సిపల్ ఎన్నికల్లో అనైతిక పద్ధతులతో అత్యధిక స్థానాలు గెలిచిన కాంగ్రెస్ నైతికత గురించి మాట్లాడటం హాస్యాస్పదమని తెలిపారు.

**వాట్సాప్ మెసేజ్‌తో ప్రజాప్రతినిధి హక్కులు రద్దు చేయలేం**

ఎలక్ట్రానిక్ ఆధారాలకు సర్టిఫికేషన్ తప్పనిసరి.. చట్టపరమైన అంశాలు ప్రజల ముందు!వాట్సాప్ మెసేజ్ బ్లూ టిక్స్‌తో విప్ ఉల్లంఘన నిరూపించలేమని గౌడ్ స్పష్టం చేశారు. డిస్‌క్వాలిఫికేషన్‌కు విప్ చట్టబద్ధంగా జారీ అవ్వాలి, సరైన విధంగా తెలియజేయబడాలి, కచ్చిత ఉల్లంఘన ఉండాలని చెప్పారు. భారత సాక్ష్యాధార చట్టం సెక్షన్ 65డీ ప్రకారం వాట్సాప్ స్క్రీన్‌షాట్‌లకు సర్టిఫికేషన్ అవసరమని, లేకపోతే ఆధారాలు బలహీనమని వివరించారు. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం 2019, సహజ న్యాయ సూత్రాల ప్రకారం ప్రజామాండేట్‌ను రద్దు చేయడం తీవ్రమైన చర్య అని హెచ్చరించారు.

**ఆంటీ–డిఫెక్షన్ నిబంధనలు శిక్షాత్మకం..**




నిరూపణ భారం కాంగ్రెస్‌పైపే సందేహం ఉంటే ప్రతినిధి ప్రయోజనానికే.. చట్టం, ఆధారాలు మాత్రమే పరిగణన!ఆంటీ–డిఫెక్షన్ చట్టం శిక్షాత్మక స్వభావం కలిగినది, నిరూపణ భారం ఫిర్యాది చేసినవారిపైనే ఉంటుందని గడిల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఇది ఏ పార్టీకి మద్దతు లేదా వ్యతిరేకత కాదు, చట్ట పరిపాలన, న్యాయ ప్రక్రియ, ఆధారాల ప్రమాణాలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ మాట అని చెప్పారు. ప్రెస్ ప్రకటనలు కాకుండా చట్టం, ఆధారాల ఆధారంగా నిర్ణయించాలని, రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో విధానం ప్రజల సంకల్పానికి కవచమని ఆయన అభిప్రాయపడ్డారు.అడ్వకేట్ గా, రాజ్యాంగ కార్యకర్తగా ప్రజల ముందు ప్రస్తావిస్తున్నాను - గడిల శ్రీకాంత్ గౌడ్ఈ విషయాన్ని ప్రజల ముందు ప్రస్తావిస్తున్నానని, ఇది రాజకీయ నాయకుడిగా కాకుండా అడ్వకేట్, రాజ్యాంగ కార్యకర్తగా చేస్తున్నానని మాజీ జెడ్పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ ప్రకటన సంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

# ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ పై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన

**సుల్తానాబాద్ ఫిబ్రవరి–20 నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం సిపి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్, లో జిల్లా పరిషత్ హై బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు కాల్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు వెళ్లి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే వంద నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్,హెడ్ మాస్టర్ పద్మశ్రీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




# బీరంగూడ గుట్టపై మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం

## - హుండీలో రూ.8.62 లక్షలు!

**అమీన్‌పూర్/ నేషనలిస్ట్ వాయిస్ : ఫిబ్రవరి 20**

సంగారెడ్డి జిల్లా బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల అపార విశ్వాసంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. హుండీ, దర్శన టికెట్లు, టెండర్లు, అన్నదాన విరాళాలతో మొత్తం రూ.80.92 లక్షలు సమకూరాయి!దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ.8,62,677, దర్శన టికెట్లు, టెండర్లు, అన్నదాన విరాళాలతో కలిపి మొత్తం రూ.80,92,132 సమకూరాయి.పోలీస్, విద్యుత్ శాఖలకు ప్రత్యేక ధన్యవాదాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, విద్యుత్, తాగునీరు, మున్సిపల్ సిబ్బంది, అమీన్‌పూర్ ఎమ్మార్వో, దాతలు, వాలంటీర్లు, మీడియా మిత్రులకు చైర్మన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.--- బైసా సుధాకర్ యాదవ్, చైర్మన్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం.





# శుక్రవారం సభలి ద్వారా ప్రజారోగ్య పర్యవేక్షణ

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

శుక్రవారం సభల్లో అంగన్వాడి, వైద్య సిబ్బంది ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.చొప్పదండి మండలం చాకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ తల్లీపిల్లల ఆరోగ్యానికి, పోషణకు శుక్రవారం సభ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి సందేహాలు ఉన్నా శుక్రవారం సభలో ప్రభుత్వ వైద్యునికి తెలియజేయాలన్నారు. ప్రతినెలా అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గ్రామాల వారీగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన నివేదిక తెప్పించుకొని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న శిశువుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అలాంటి పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను ఎన్ఆర్సి లో చికిత్స అందించి సాధారణ బరువు పెరిగేలా చూస్తున్నామని తెలిపారు. శుక్రవారం సభలో 95 శాతం మంది మహిళలు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారని, 245 మంది మహిళలకు రెండవ దఫా స్క్రీనింగ్ పూర్తయిందని, ఇది మంచి విషయమని అన్నారు. శుక్రవారం సభలో ఏర్పాటు చేసే హెల్త్ క్యాంపులను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సర్పంచులు శుక్రవారం సభ నిర్వాహణకు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షలు పూర్తయ్యేంతవరకు పిల్లలను కచ్చితంగా ప్రతిరోజు బడికి, ప్రత్యేక తరగతులకు పంపించాలని కోరారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, శిశువులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ పురం మాధవి, ఉపసర్పంచ్ వేముల శేఖర్, సిడిపిఓ నర్సింగారాణి తదితరులు పాల్గొన్నారు.



# సూరారంలో మహిళ సమైక్య సంఘం భవనానికి భూమి పూజ

**నేషనలిస్ట్ వాయిస్ / చిన్న శంకరంపేట**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో మహిళ సమక్య సంఘం భవనానికి సర్పంచ్ చిలుక నాగరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సహకారంతో గ్రామంలో మహిళ సమైక్య భవనానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశారని. తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో పార్టీలకతీతశీగ అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాంపల్లి, గ్రామ సర్పంచ్ చినుకు నాగరాజు, ఉప సర్పంచ్ రావణ పోయిన మల్లేశం, పాలకవర్గం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంభుని రాజకుమార్ గౌడ్, చింతల సత్యనారాయణ, తలకొక్కుల కృష్ణ, కొండపురం శ్రీనివాస్, రాయ భూపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధిలోగల జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన గురించి పలు సూచనలు ఇచ్చారు. బిర్లా ప్లాంటోరియం నుండి సప్లై చేయబడిన ఇన్ఫినిటీ వెల్ , డిఎన్ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్ లను పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేయబోయే ప్రతి ఎగ్జిబిట్ గురించిన పూర్తి సమాచారం ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు మ్యూజియం ని సందర్శించి విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుని వెళ్లేలా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి మ్యూజియంను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని సైన్స్ అధికారులను ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోర ప్రమాదం

## కారు బైక్ ఢీ..ఒకరు మృతి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

కారు బైక్ ఎదురెదురుగా ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలోని వనపట్ల గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న గన్నోజు సురేష్ చారి (40) వృత్తి రీత్యా దారువాజా కొలతలు తీసుకునేందుకు తన బైక్ పై పెద్దకొత్తపల్లి వెళ్లి తిరిగి పట్టణానికి వస్తుండగా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారు నాగర్ కర్నూల్ నుండి సోమశిల వైపు కారులో వెళ్తున్న క్రమంలో కారు బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైకుపై ప్రయాణిస్తున్న సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి భార్య రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.



# గ్రామాల సంక్షేమం, అభివృద్దే - ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

### పులిజాల కారువంగా బ్రిడ్జి ఏర్పాటుకు కృషి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి:గ్రామాల సంక్షేమం అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం లక్ష్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలానికి చేరుకున్నవారు మండలం పరిధిలోని కార్వంగ గ్రామంలో మంజూరైన నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్వంగ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన రవాణా సదుపాయం కలుగుతుందని అన్నారు. అనంతరం పులిజాల నుండి కార్వంగ గ్రామం మధ్య ఉన్న వాగు కారణంగా రైతులు మరియు గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించిన వారు త్వరలోనే ఆ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656